## క్లుప్తంగా

### వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ధర్మకర్తలు

**పెద్దశంకరంపేట(మెదక్):** మండల కేంద్రం లోని వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు సోమవారం వేదపండితుల మంత్రో చ్చరణల మధ్య వైభవంగా ప్రారంభమ య్యాయి. 115 ఏళ్ల క్రితం నిర్మించిన ఆలయం శిథిలావస్థకు చేరింది. దీంతో ఆలయ ధర్మ కర్తలు రామచంద్రాచారి, వేణుగోపాలచారి, మురళి పంతులు పునర్నిర్మాణ కార్యక్రమా లను చేపట్టారు. ఈ సందర్భంగా శిలాన్యాస, వాస్తుదోష హోమాలను నిర్వహించారు.

### 30 నుంచి మల్లన్న జాతర



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యాదవసంఘం నాయకులు

**నర్సాపూర్:** పట్టణంలో వెలిసిన కేతకి భ్రమ రాంబ సమేత శ్రీమరకత మల్లికార్జునస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 30 నుంచి ప్రారంభం అవుతాయని పట్టణ యాదవ సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్‌ను సోమవారం సంఘం నాయ కులు ఆవిష్కరించారు. ఇందులో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో రావాలని వారు కోరారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు మల్లేశ్ యాదవ్, లక్ష్మణ్‌యాదవ్, నవీన్‌యాదవ్, పెద్ద మల్లేశ్‌యదవ్, దేవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### కాళ్లకల్‌లో దత్త జయంతి



పూజలు నిర్వహిస్తున్న నిర్వాహకులు

**మనోహరాబాద్(తూప్రాన్):** మండలంలోని కాళ్లకల్ గ్రామంలో దత్త జయంతిని ఘనంగా నిర్వహించారు. సోమవారం మార్గశిర పౌర్ణమి కావడంతో దత్త జయంతి వేడుకలను దత్తగిరి ఆశ్రమ నిర్వాహకులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు దేవా లయం వద్ద పారాయణం, హోమం పూజలు చేశారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దత్తాత్రేయుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పురం మహేశ్, సర్పంచ్ మల్లేశ్, ఎంపీటీసీ లావణ్య పాల్గొన్నారు.

### ఫోన్ అప్పగింత



ఆజమ్‌కు ఫోన్ అందిస్తున్న ఎస్ఐ

**చేగుంట(తూప్రాన్):** చోరీకి గురైన ఫోన్‌ను సాం కేతిక పరిజ్ఞానంతో గుర్తించి బాధితుడికి అప్ప గించినట్లు ఎస్ఐ హరీశ్ తెలిపారు. ఇటీవల చేగుంటకు చెందిన ఆజమ్‌కు సంబంధించిన ఫోన్‌ను గుర్తు తెలియని వ్యక్తులు కొట్టేశారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా లొకేషన్ తెలుసుకొని ఫోన్ స్వాధీనం చేసుకొని బాధితుడికి అప్పగిం చినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

### ఘనంగా మహంకాళి ఆలయ వార్షికోత్సవం



పూజలు చేస్తున్న భక్తులు

**మిరుదొడ్డి(దుబ్బాక):** మండల కేంద్రమైన మిరుదొడ్డిలో మహంకాళి ఆలయ అష్టమ వార్షి కోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ఆలయ పురోహితులు విఠాల రాజపు న్నయ్య శర్మ, చంద్రశేఖర్ శర్మ, రమేష్‌శర్మ నేతృత్వంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మంగళ హారతులతో సామూహిక పూజలు నిర్వహించారు. అనం తరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాద వితరణతో పాటు అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎల్మల స్వామి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రామాయంపేట(మెదక్): హాజరైన భక్తులు



పెద్దశంకరంపేట(మెదక్): సీఎస్ఐ చర్చిలో..



మనోహరాబాద్‌లో..

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

జిల్లా వ్యాప్తంగా క్రైస్తవులు క్రిస్మస్ వేడుక లను సోమవారం ఘనంగా జరుపుకొ న్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అలాగే కేక్ కట్‌చేసి సంబు రాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



చిలప్‌చెడ్(నర్సాపూర్): చిట్కుల్ చర్చిలో ప్రార్థన చేస్తున్న భక్తులు



శివ్వంపేట(నర్సాపూర్): ఉసిరికపల్లి చర్చిలో..



నర్సాపూర్ రూరల్: నాగులపల్లి సీఎస్ఐ చర్చిలో..



కొల్చారం(నర్సాపూర్): కోనాపూర్‌లో..

# ఆలయాలకు పూర్వవైభవం తీసుకురావాలి

**వెల్దుర్తి(తూప్రాన్):** గ్రామాల్లో పురాతన ఆలయా లకు పూర్వవైభవం తీసుకురావాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి అన్నారు. మండలం లోని ఎం.జలాల్‌పూర్ గ్రామ శివారులో గ్రామానికి చెందిన సత్యనారాయణ ఆధ్వర్యంలో సుమారు 13 అడుగుల కాళీమాత ఆలయం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సోమవారం వేదపండితుల మంత్రోచ్చర ణల మధ్య శంకుస్థాపన నిర్వహించారు. ఇందులో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి వేర్వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ గురు వులు సద్గురు శివయోగి శివచార్యస్వామి, విశ్వ బ్రహ్మ వీరధర్మజస్వామి భక్తులకు ప్రవచనమిం చారు. రాజిరెడ్డి మాట్లాడుతూ.. నేటియువత పాశ్చాత్య పోకడలకు అలవాటుపడి ఆచార, వ్యవహారాలను విస్మరిస్తున్నారని వాపోయారు. దేవాలయాలు శక్తి కేంద్రాలని, వాటిని పటిష్టం చేయడానికి హిందువులంతా సంఘటితం కావా లన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వరూపరెడ్డి, జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, వివిధ పార్టీల నాయకులు నరేందర్‌రెడ్డి, మల్లేశం, నర్సింలు, శ్రీనివాస్‌గౌడ్, మల్లేశం, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాళీమాత ఆలయానికి శంకుస్థాపన చేస్తున్న రాజిరెడ్డి

### గ్రామ దేవతల ఉత్సవాలు

**నర్సాపూర్ రూరల్:** మండలంలోని అచ్చంపే టలో వెలసిన ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారు అభిషేకం, అలంకరణ ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవార్లకు ఓడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం వద్ద నిర్వహిం చిన భక్తి భజన గేయాలు, కోలాటం భక్తు లను అలరించాయి. సాయంత్రం బండ్లు, బోనాల ఊరేగించారు.

### కేవల్ కిషన్ వర్ధంతిని జయప్రదం చేయండి

**వెల్దుర్తి(తూప్రాన్):** మండలంలోని పొలంప ల్లిలో మంగళవారం కేవల్ కిషన్ వర్ధంతిని పురస్కరించుకొని నిర్వహించే జాతరను అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపా ధ్యక్షుడు స్వామి ముదిరాజ్ అన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి అరా చక శక్తుల చేతిలో ప్రాణాలు వదిలిన కామ్రేడ్ కేవల్ కిషన్ జయంతిని విజయవంతం చేయ డానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

### వైభవంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠ

**పెద్దశంకరంపేట(మెదక్):** మండల పరి ధిలోని బద్దారం గ్రామంలో దుర్గామాత ఆలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను సోమవారం ఘనంగా జరిగాయి. వేదపండి తుల మంత్రోచ్చరణల మధ్య వైభవంగా విగ్రహ ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

### రేపు ఉచిత వైద్య శిబిరం

**గజ్వేల్:** అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యం లో ఈనెల 27వ తేదీన గజ్వేల్‌లోని ఇంటిగ్రే టెడ్ మార్కెట్ ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఉదయం 9 గం టల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్న ఈ శిబిరంలో అన్ని రకాల రోగాలకు సంబంధించిన పరీక్షలు చేస్తారని అన్నారు. అలాగే అవసరం ఉన్న వాళ్లకు ఉచి తంగా మందులను అందించనున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# హోరాహోరీగా కుస్తీపోటీలు



కాద్లూర్‌లో కుస్తీ పడుతున్న మల్లయోధులు

కొనసాగుతున్న మల్లికార్జున స్వామి జాతర

**టేక్మాల్(మెదక్):** మండలంలోని కాద్లూర్ గ్రామం లో మల్లికార్జునస్వామి ఉత్సవాలు కొనసాగుతు న్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం సర్పంచ్ యాదయ్య ఆధ్వర్యంలో కొబ్బరికాయ కుస్తీని మొదలుకొని వెండికడియం కుస్తీ వరకు కుస్తీపో టీలు హోరాహోరీనా జరిగాయి. విజేతగా నిలిచిన కర్ణాటక రాష్ట్రం లాతూర్‌కు చెందిన అభిజిత్ నిలిచారు. దీంతో ఆయన్ను సర్పంచ్ అభినందించి 5 తులాల వెండికడియాన్ని బహూకరించారు. అనంతరం మల్లికార్జున స్వామివారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు చేశారు. కుస్తీ పోటీల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ ప్రాంగణ మంతా కిటకిటలాడింది. వచ్చిన భక్తులకు గంగి రాజేందర్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జ్యోతిబన్సిలాల్, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



విజేతకు బహుమతిని అందిస్తున్న సర్పంచ్

# పునాదులకే పరిమితమయ్యేనా?



కొండాపూర్‌లో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి తవ్విన పునాదులు

పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

**మనోహరాబాద్(తూప్రాన్):** నూతనంగా ఏర్పడిన గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాల కోసం ఎన్ఆర్ఈజీఎస్ నిధులు, గడా ప్రత్యేక నిధులు రూ. 15 లక్షలు మంజూరయ్యాయి. కాగా పలు గ్రామాల్లో పనులు ఇప్పటికే పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధమయ్యాయి. కాగా మండలం లోని కొండాపూర్ గ్రామంలో మూడు నెలల క్రితం ఆర్భాటంగా పనులు చేయడానికి అధికారులు, పాలకవర్గం శంకుస్థాపన చేశారు. అనంతరం పునా దులు సైతం తీశారు. కాగా ఇప్పటి వరకు దానిలో ఎలాంటి పనులు చేయలేదు. దీంతో ఈ గుంతల దగ్గరలో తాగునీటి శుద్ధి కేంద్రం, ఒక పక్క కల్లు దుకాణం ఉండటంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పనులు ప్రారంభించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### పనులు ప్రారంభం కాలేదు

నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. కానీ కాంట్రాక్టర్ లేక పనులు ప్రారంభం కాలేదు. ప్రజాప్రతినిధులతో మాట్లాడి త్వరగా పనులు ప్రారంభమయ్యేలా చర్యలు చేపడుతాం.

–పంచాయతీరాజ్ ఏఈ మధు, మనోహరాబాద్



చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగిలో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

# వాజ్‌పేయి అడుగుజాడల్లో నడవాలి

**నర్సాపూర్:** మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయి జయంతిని బీజేపీ నాయకులు జరుపుకొన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన చిత్ర పటా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వాజ్‌పేయి అడుగుజాడల్లో నడవాలని పలువురు నాయకులు ఆయనను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీయాదవ్, పార్టీ జిల్లా ప్రధాన కార్య దర్శి సురేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రమే శ్‌గౌడ్, పార్టీ నాయకులు రాజేందర్, బుచ్చేష్‌యా దవ్, రమణరావు, మేఘరాజ్, శ్రీనివాస్, గుండం శంకర్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

**నిజాంపేట(మెదక్):** మండల కేంద్రంలోని మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయి జయంతిని నిర్వహిం చిన వారిలో జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సీనియర్ నాయకులు తీగల శ్రీనివాస్ గౌడ్, నవీన్ మహంకా ళి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**వెల్దుర్తి(తూప్రాన్):** మండల కేంద్రంలోని మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయి జయంతిని నిర్వహిం చిన వారిలో మండలాధ్యక్షుడు నర్సింలు, జిల్లా నాయకుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ మండల అధ్య క్షుడు శేఖర్‌గౌడ్, జనార్దన్‌రెడ్డి, ఎల్లం, భరత్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.




వెల్దుర్తిలో..

**చిన్నశంకరంపేట(మెదక్):** నార్సింగి మండల కేం ద్రంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి జన్మదిన వేడుక లను నిర్వహించిన వారిలో బీజేపీ జిల్లా ఉపాధ్య క్షుడు సత్యపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, నాయకులు గురుపాదం, లింగారెడ్డి, నర్సింలు, నరేశ్, మల్లికార్జున్, సిద్ధిరాములు, శ్రీనివాస్, అఖిల్ రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వార్షికోత్సవాలకు ఆలయం ముస్తాబు

**చిన్నశంకరంపేట(మెదక్):** మండల కేంద్రంలోని అనంతపద్మనాభస్వామి ఆలయ 43వ వార్షికోత్స వాలను ఈ నెల 26న నిర్వహిస్తున్నట్లు జీవబ్రహ్మైక వేదంత రాజయోగ ఆశ్రమ నిర్వాహకులు శ్రీజ్ఞానే శ్వర్ మహారాజ్ తెలిపారు. మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు నిర్వహించే దత్తజయంతి ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై జయ ప్రథం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ సంద ర్భంగా శ్రీదత్తత్రేయ జయంతి ఉత్సవాలు, శ్రీభూమినాథం మహారాజ్ చిత్రపటం ఊరేగింపు, కామదేనువు యజ్ఞం, పూర్ణహుతి, తీర్థప్రసాద విత రణ, అన్నదానం, అఖండ భజన నిర్వహించనున్నట్లు వివరించారు.



ఆలయంలోని అనంతపద్మనాభస్వామి విగ్రహం

# క్రీడల్లో గెలుపోటములు సహజం

**గజ్వేల్‌రూరల్:** క్రీడల్లో గెలుపోటములు సహజమ ని, ఓటమితో నిరాశ చెందకుండా విజయం వైపు అడుగుల వేయాలని గజ్వేల్ ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల పరిధి లోని అహ్మదీపూర్‌లో నిర్వహించిన క్రికెట్ టోర్న మెంట్‌లో గెలుపొందిన విజేతలకు సోమవారం బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. యువత గ్రామాభివృద్ధిలో భాగస్వాములై ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిం చారు. ఆర్గనైజర్లుగా వ్యవహరించిన ప్రశాంత్, కరు ణాకర్, నరేష్, రమేష్‌లను అభినందించారు.

# నేడు ప్రజాపాలనపై అధికారులతో సమావేశం

**కౌడిపల్లి(నర్సాపూర్):** మండల కేంద్రంలో మధ్యాహ్నం 3 గం టలకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెడుతున్న ప్రజాపాల నపై మండల ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 28 నుంచి వచ్చే నెల 6 వరకు ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమ లుకు సంబంధించి గ్రామసభల విధి విధానలపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని తెలిపారు.

**గ్రామసభల వివరాలు..**

ఈనెల 28 నుంచి వచ్చేనెల 6 వరకు అన్ని గ్రామ పంచాయ తీలో ఉదయం, మధ్యాహ్నం గ్రామసభను నిర్వహించను న్నట్లు చెప్పారు. ఈనెల 28న బూరుగడ్డ, భుజిరంపేట, దేవు లపల్లి, ధర్మాసాగర్, 29న హరిచంద్‌తండా, కంచన్‌పల్లి, జాజి తండా, కొత్తచెరువుతండా, 30న కౌడిపల్లి, కూకుట్లపల్లి, కొట్టాల, కుషన్‌గడ్డతండా, జనవరి 2న మహ్మద్‌నగర్, ముత్రా జీపల్లి, మనంతయపల్లితండా, మర్రిచెట్టుతండా, 3న నాగ్సాన్ పల్లి, పీర్లతండా, పీర్యతండా, రాయిలాపూర్, 4న రాజిపేట, వెల్మకన్న, సదాశివపల్లి, సలాబత్‌పూర్, 5న తిమ్మాపూర్, తునికి, వెంకటాపూర్(ఆర్), వెంకట్రావ్‌పేట, 6న శేరితండా గ్రామ పంచాయతీల్లో ప్రజాపాలన గ్రామసభలను నిర్వహిం చి ఆరు గ్యారెంటీలపై దరఖాస్తులు తీసుకోనున్నట్లు ఎం పీడీఓ శ్రీనివాస్ చెప్పారు.



# ప్రమాద నివారణకు చర్యలు చేపట్టాలి



గ్రామం నుంచి హైవే పైకి ప్రమాదకరంగా ఉన్న రోడ్డు

**శివ్వంపేట(నర్సాపూర్):** గ్రామం నుంచి ప్రధాన రోడ్డుకు వచ్చే దారి ఎత్తుగా ఉంది. మండల కేంద్రం శివ్వంపేట గ్రామంలో నుంచి తూప్రాన్ – నర్సా పూర్ హైవే పైకి వచ్చేందుకు రోడ్డు ఎత్తుగా ఉంది. దీంతో వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. హైవే మరమ్మతుల్లో భాగంగా రోడ్డు ఎత్తు పెరగడంతో గ్రామం నుంచి రోడ్డుపైకి వచ్చేందుకు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ముఖ్యంగా పలు వాహనాలు అధిక ఎత్తు ఎక్కక పోవడంతో వెనకకు వెళ్తుండడంతో పలు వురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఎత్తుగా ఉన్న రోడ్డు పైకి వచ్చేందుకు వాహనదారులు స్పీడ్‌తో వస్తుండడంతో నిత్యం ఇక్కడ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. అందుకు సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

**చర్యలు చేపడతాం**

శివ్వంపేట గ్రామంలో నుంచి ప్రధాన రోడ్డు ఎత్తు ఉండడం వల్ల జరుగుతున్న ప్రమాదాల నివారణకు చర్యలు చేపడతాం. గతంలో ఇక్కడ కల్వర్టు నిర్మాణం, మరమ్మతులకు ఎస్‌డీఎఫ్ నుంచి నిధులు మంజూరు కాగా వెనక్కి వెళ్లాయి. నిధులు సర్దుబాటు చేసి హైవే రోడ్డుకు సమాంతరంగా గ్రామంలోకి వెళ్లే దారికి మరమ్మతులు చేస్తాం.

– భాస్కర్‌రావు, పీఆర్ ఏఈ